**దిశ ప్రతినిధి, ఖమ్మం:** ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జ్యూట్ బ్యాగ్ తయారీలో 15 రోజుల శిక్షణ ముగింపు శని వారం ఉదయం సర్టిఫికెట్ల ప్రదానోత్స వంతో ముగిసింది. పూర్వ విద్యార్థుల సంఘం సమన్వయ కర్త పోట్ల కృష్ణవేణి కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం లక్ష్యాలు, ఉద్దేశాలను వివరించారు. విద్యార్థులు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పొందడానికి, జీవితంలో ఎదగడానికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలను అందిస్తుందని హామీ ఇ చ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ ఆర్జేడీ(రి టైర్డ్), కళాశాల పూర్వ ప్రిన్సిపాల్, కళాశాల పూర్వ విద్యార్థి అయిన దర్శన్ మాట్లాడుతూ.. కళాశాలలో ఉన్న మూడు సంవత్సరాలలో వారివారి స్థాయిని బట్టి నైపుణ్యాలను ఆర్జించడం ద్వారా గాంధీ 'అభ్యసిస్తూ అర్జించు' అనే కలను సాకారం చేయవచ్చన్నారు. మహిళలు పురుషులతో



మాట్లాడుతున్న దర్శన్

సమానంగా ఎలక్ట్రికల్, మొదలైన నైపుణ్యాలను నేర్చుకోవ డంతో ఆర్థిక స్వావలంబన సాధించవచ్చన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి అధ్యక్షత వహించారు. ఈ సమావే శంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



ధ్రువపత్రాల ప్రదానంలో ప్రసంగిస్తున్న డాక్టర్ దర్శన్, వేదికపై ప్రిన్సిపల్ పద్మావతి, కృష్ణవేణి తదితరులు

## 'నైపుణ్యాలతో మహిళల ఆర్థిక స్వావలంబన'

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విద్యార్థినులు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పరచుకోవాలని విశ్రాంత వరంగల్ ఆర్‌జేడీ డాక్టర్ బి.దర్శన్ అన్నారు. ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జనపనార సంచుల తయారీలో 15 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు శనివారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా ఎలక్ట్రికల్, ప్లంబింగ్, మోటార్ మెకానిజం మొదలైన నైపుణ్యా లను ఆర్జించటం వల్ల ఆర్థిక స్వావలంబన సాధించే అవకాశం ఉందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ జి.పద్మావతి అధ్యక్షత వహిం చగా పూర్వ విద్యార్థుల సంఘం సమన్వయకర్త పోట్ల కృష్ణ వేణి, అధ్యాపకులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీతోపాటు నైపుణ్యాల పెంపు

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 7: ఖమ్మం నగరం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జ్యూట్ బ్యాగ్‌ల తయారీలో 15 రోజుల శిక్షణ కార్య క్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థినులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. రిటైర్డ్ ఆర్జేడీ దర్శన్ మాట్లాడుతూ.. విద్యార్థినులకు చదు వుతో పాటు ఆర్థిక స్వాతంత్రాన్ని పొందడానికి, జీవితంగా ఉన్నతంగా ఎదగడానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, సమన్వయకర్త పోట్ల కృష్ణవేణి, అధ్యా పకులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీతో పాటు నైపుణ్యత పెంపు

**ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గోనె సంచుల తయారీలో 15 రోజుల పాటు శిక్షణనిచ్చి శనివారం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ పొందిన విద్యార్థినులకు సర్టిఫి కెట్ల ప్రధానోత్సవాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సంఘం సమ న్వయ కర్త పోట్ల కృష్ణవేణి, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం లక్ష్యా లను, ఉద్దేశాలను వివరించారు.విద్యార్థులు ఆర్థిక స్వాతంత్రన్ని పొంద డానికి, జీవితంలో ఎదగడానికి సంఘం ఎల్లప్పుడు సహాయ సహకారా లను అందిస్తుందని సంఘం తరుపున ఆమె హామినిచ్చారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా వరంగల్ ఆర్‌జెడి (రిటైర్డ్ ) కళాశాల పూర్వ ప్రిన్సి పాల్, వి. దర్శన్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కళాశాలలో ఉన్న మూడేళ్ల కాలంలో వారి వారి ఆసక్తిని బట్టి నైపుణ్యాలను ఆర్జించడం ద్వారా భవిష్యత్తులో వారు ఎంచుకున్న రంగాలలో స్థిరపడేందుకు ఎంతో దోహదపడనుందని తెలిపారు. అభ్యసించు, ఆర్జించు అనే కలను సహకారం చేయవచ్చునని తెలిపారు. మహిళలు పురుషులతో సమా నంగా ఎలక్ట్రికల్, ప్లంబింగ్, మోటార్ మెకానిజం తదితర రంగాలలో నైపుణ్యాల వల్ల ఆర్థిక స్వాలంభన సాధించవచ్చునని తెలిపారు. ఈనెల ఎనిమిదిన అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని ప్రస్తావిస్తూ ఎవరి దైవ మైన వారి నమ్మకమే కానీ అందరి ప్రత్యక్ష దైవం మాత్రం అమ్మ అని అమ్మ లేని బిడ్డలే ఉండరని కనుక ప్రతి ఒక్కరు అమ్మను పూజించాల న్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి మాట్లాడుతూ ఈ కళా శాలలో విద్యను అభ్యసించి దేశ విదేశాలలో స్థిరపడిన పూర్వ విద్యా ర్థులు కళాశాల అభివృద్ధికై పాటుపడుతూ ప్రస్తుత విద్యార్థులకు కేరీర్‌లో గైడెన్స్ ఇవ్వడం, రిమోట్ మెంటారింగ్ ద్వారా వారిని ఇంటర్వ్యూలకు సన్నద్ధం చేయడం వంటి కార్యక్రమాలే కాక హస్తకళలు వంటి నైపుణ్య లలో కూడా శిక్షణ ఇప్పించడం కళాశాలకే గర్వకారణమన్నారు. కామర్స్ అధ్యాపకులు డా॥ రాజిరెడ్డి దేశంలో ఎంత మంది ఉన్నత విద్యావంతులు ఉన్నప్పటికీ ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు కొర వడడం శోచనీయమన్నారు. కళాశాల విద్యా కమిషనరేట్ విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించడానికి సర్టిఫికెట్ కోర్సులను ప్రవేశపెట్టింద న్నారు. మరోక పూర్వ విద్యార్థిని ఆంగ్ల ఉపన్యాసకులైన ఎస్. పద్మావతి వందన సమర్పణ చేశారు. అధ్యాపక బృందం శిక్షణలో పాల్గొన్న విద్యా ర్థులను అభినందించారు. వారి శిక్షణలో తయారు చేసిన గోనె సంచు లను సంతోషంగా కొనుగోలు చేయడం కొసమెరుపు.

CERTIFICATE OF JUTE OF JUTE BAG TRAINING


GOVERNMENT DEGREE COLLEGE FOR WOMEN
KHAMMAM
Certificate of Appreciation

This is to certify that
Ms. Kalluri Revathi D/o. Kalyani
Class II BSc (MPCS) of Government Degree College For Women, Khammam
has successfully completed 15 days of training in 'Jute Bag Making'
by A. Krishna Kumari and G. Dhanalaxmi (Mahila Samakhya, Khammam Rural)
from 24th April to 8th May of 2022.


Co-ordinator Principal


## 16.12.2021

VIRTUAL mentoring by Sri. Naveen Prathapaneni, Sr. Architect, IBM










# A.Y. 2022 – '23

**ALUMNI ASSOCIATION:**

**Convener:** Smt. P. Krishna Veni, Lecturer in Botany

**Members:** Smt. N. Padmavathi, CFM. In English

**Student Member:** KVS. Vyshnavi, II BSc. BZCS

## ACTIVITIES

## 29.10.2022



Exhibition on "DIET & NUTRITION" organized by Dept. of Botany is INAUGURATED BY the ALUMNA Dr. Raja Sudha, Asst. Civil Surgeon, Dist. Area Hospital

**27.12.2022**


## INAUGURATION OF ENTREPRENEURSHIP DEVELOPMENT CELL (EDC) by Dr. B. DARJAN, ALUMNA, RJD (Rtd.)



Sri. Naveen Prathapaneni, Sr. Architect, IBM donated Books

To STUDY CIRCLE

# Requisition by Students



Requesting letter.

To
The principal
GDCW, khammam.


Respected ma'am,
We III BA students requests you to provide CUET entrance books of History, Economics and Political Science (E/M) in the study circle. These books helps us a lot in PG entrance preparation. So, kindly accept our request.

Thanking you,

Yours faithfully
III BA students.

CUCET books
for History.
Economics &
Political Science

# Receipt of Purchased books



GSTIN : 36ADWPV6228Q1Z8

Ph : 040 - 24754671
Whatsapp only : 6304859409

Sri Rajkamal BOOK AGENCY

AVAILABLE ALL TYPES OF BOOKS KG to PG


Ref. : Govt. (W) Degree college - Khammam Date : 21/12/2022

| S.No | Name of Book | Rate - Amount | | |
|---|---|---|---|---|
| 1) | 6th to 12th. social science | 4500×3 | 13500=00 - | 11475=00 |
| 2) | Indian polity Laxmi | 995×3 - | 2985=00 | 2090=00 |
| 3) | Indian Economy - Ramesh Sing | 895×3 - | 2685=00. | 1075=00 |
| 4) | Indian History Bipin chandra | 485×3 - | 1435=00 | 1020=00 |
| 5) | Art & culture - nitin singa. | 895×3 | 2685=00 | 1880=00 |
| 6) | ethics & Integrity | 425×3 - | 1275=00 | 892=00 |
| 7) | Environment shankar - | 495×3 - | 1485=00 | 1040=00 |
| 8) | Indian geography Gcleon | 395×3 - | 1185=00 | 830=00 |
| 9) | Internal security Ashok Kumar. | 345×3 - | 1035=00. | 725=00. |
| 10) | CUET Books | 864×3 - | 2592=00 | 2074=00 |
| | | | 30882=00 | 23101=00 |

Note:-
Prices are changed without Notice.

Ground Floor, Narayana Naik Complex, Behind Gandhi Gyan Mandir, Koti, Hyderabad. T.S.

# Meeting & Resolutions



Meeting

25.12.22

ALUMNI Committee under the chairmanship of the Principal Dr. G. Padmavathi met at 3 p.m to discuss the matter regarding establishment of an Women Enterpreneurship Cell with ALUMNI association funds. And to make arrangements for the same.

Coordinator

Principal

(chairperson)

Member

Resolution

ALUMNI Committee resolved to draw Rs 10,000/-

Coordinator

Member

# IN NEWS



THE HANS INDIA

## IBM donates books to degree college

HANS NEWS SERVICE
KHAMMAM

NOTED IT company IBM donated books worth Rs 25,000 for the students of Government Women's Degree College here on Tuesday. The company representatives presented the books to the study circle at the college.

In the past, IBM made donations totaling Rs 3.7 lakh to the college last year. This year it raised the aid to Rs 4 lakh as part of its corporate social responsibility. It had donated two jute machines worth Rs 40,000 and jute bags material also.

The representatives also addressed the students, motivating them to pursue high goals in life. Senior Solution Archtect Naveen K Prataapaneni, IBM Company social responsible head Manoj Balachandran, national advisor (skills) & Crops School India, HK Chary, founder of Wise Owl Consulting, Dr Radhika Meenakshi Shanker, Principal Dr G Padmavathi, RJD (Retd) Dr B Darzan, Alumni Co-ordinator Potla Krishnaveni, Women Empowerment Cell Co-ordinator Dr G Vidhya Praveena, EDC Co-Ordinator K Indra and others were present.

28/12/2022 KHAMMAM Pg 03

# News Clippings

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

ఖమ్మంఖానాపురంహవేలి, డిసెంబరు27: విద్యార్థులు భయాన్ని అధిగమించి విద్యా, వాణిజ్య రంగాల్లో ముందుండాలని ఐబీఎం, మల్లికా మెమోరియల్ ట్రస్టు ప్రతాపనేని నవీన్ అన్నారు. మంగళవారం నగరంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీకళాశాలలో విద్యార్థులకు ఇంటర్వ్యూ స్కిల్స్, డెవలప్‌మెంట్ స్కిల్స్ తదితర కార్యక్రమాలపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల పూర్వవిద్యార్థి రిటైర్డు రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.దర్శన్, మనోజ్ బాలచంద్రన్, కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, కోఆర్డినేటర్ కృష్ణవేణి హాజరయ్యారు. విద్యార్థులకు ఉన్నత విద్యకు సంబంధించిన పుస్తకాలు, మెటీరియల్ అందించారు. ఉన్నత విద్యకు అవసరమైన పుస్తకాలను, నైపుణ్యాల సాధనకు అవసరమైన అన్నిరకాల తోడ్పాటు అందిస్తామన్నారు. మహిళలు స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావాలని, ఆర్థిక తోడ్పాటు అందిస్తామన్నారు.అనంతరం రూ.25వేల విలువగల పుస్తకాలు, స్టడీమెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ డెప్యూటీ మేనేజర్ గన్న రజిని, డాక్టర్. జి. విద్యా ప్రవీణ, కె. ఇందిర తదితరులు పాల్గొన్నారు.



స్టడీమెటీరియల్ అందిస్తున్న దృశ్యం

## ఉద్యోగంలో రాణించాలంటే భయం పోవాలి



పుస్తకాలను అందిస్తున్న ఐబీఎం సంస్థ ప్రతినిధులు

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 27: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించినప్పటికీ ఉద్యోగ, వాణిజ్య రంగాలలో రాణించాలంటే భయం తొలగాలని రిటైర్డ్ ఆర్జేడీ దర్శన్ అన్నారు. మంగళవారం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్‌ను ప్రారంభించారు. ఐబీఎం కంపెనీ సీఎస్‌ఆర్ హెడ్ మనోజ్ బాలచంద్రన్ మాట్లాడుతూ... అమ్మాయిలు కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్నప్పటికీ జాతీయ ఆదాయంలో స్త్రీల వాటా చాలా తక్కువగా ఉండడం బాధాకరమన్నారు. స్త్రీలు తప్పనిసరిగా స్వయం ఉపాధి రంగంలో అడుగిడాలన్నారు. అనంతరం రూ.25వేల విలువైన పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో డాక్టర్ రాధిక మీనాక్షి, సీహెచ్ చారి, ప్రతాపనేని నవీన్, ప్రిన్సిపాల్ పద్మావతి, కోఆర్డినేటర్ పోట్ల కృష్ణవేణి, జీ విద్యాప్రవీణ, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీల వ్యవస్థాపక నైపుణ్యాల పెంపుకై శ్రమిస్తున్న ఐబీఎం సంస్థ..



ఖమ్మం అర్బన్.డిసెంబర్27 (జనంసాక్షి) ప్రభుత్వ విద్యా రంగంలో విద్యనభ్యసించే విద్యార్థులు ఎంత ఉన్నత విద్యలనభ్యసించినప్పటికీ ఉద్యోగ వాణిజ్య రంగాలలో వెనుకంజ వేయటానికి వారిలో ఉండే బిడియమే కారణం. గ్రహించిన వివిధ వివిధ ప్రైవేట్ రంగ సంస్థలు తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఇంటర్వ్యూ స్కిల్స్ ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్మెంట్ స్కిల్స్ అండ్ స్కిల్ ఎన్ హాన్స్ మెంట్ లాంటి కార్యక్రమాలను రిమోట్ మెంటారింగ్ ద్వారా పెంపొందిస్తున్నారు గత ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఐబీఎం మల్లికా మెమోరియల్ ట్రస్ట్ మహిళా కళాశాల విద్యార్థులలో వ్యవస్థాపకత అభివృద్ధికై నిర్మాణ నేషనల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ మూమెంట్ ఫర్ యాక్షన్ నెట్వర్క్ సంస్థ ద్వారా పలుమార్లు ఆన్లైన్ ద్వారా ఇంట్రాక్షన్ సెషన్లు నిర్వహించారు. నేడు డిసెంబర్ 27న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ సెల్ ను కళాశాల పూర్వ విద్యార్థి మరియు మరియు రిటైర్డ్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ డా. బి. దర్శన్ ప్రారంభించారు. ఐబీఎం కంపెనీ సోషల్ రెస్పాన్సిబిలిటీ హెడ్ శ్రీ మనోజ్ బాలచంద్రన్ మరియు సెంటర్ ఫర్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ సెల్ పూర్వ డైరెక్టర్ వైస్ అవుల్ కన్సల్టింగ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ రాధిక మీనాక్షి శంకర్ మరియు నేషనల్ స్కిల్స్ అండ్ క్రాఫ్ట్ స్కూల్ ఇండియా అడ్వైజర్ సిహెచ్వే చారి గార్లు, గూగుల్ మీట్ ద్వారా స్టార్ట్ అప్స్ కోసం విద్యార్థుల్ని ప్రోత్సహించారు. ప్రారంభ ఉపన్యాసం చేస్తూ శ్రీమతి దర్శన్ అమ్మాయిలు అధిక సంఖ్యలో కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్నప్పటికీ జాతీయ ఆదాయంలో స్త్రీల వాటా చాలా తక్కువగా ఉండటం బాధాకరమన్నారు. కాబట్టి స్త్రీలు తప్పనిసరిగా స్వయం ఉపాధి రంగంలో అడుగిడాలని తద్వారా మరికొంతమంది స్త్రీలకు ఆర్థిక తోడ్పాటును ఇవ్వవచ్చన్నారు. ప్రైవేట్ ఇండియా లిమిటెడ్ సీనియర్ సొల్యూషన్ ఆర్కిటెక్ట్ అయిన ప్రతాపనే నవీన్ మాట్లాడుతూ మహిళా విద్యార్థులకు ఉన్నత విద్యకు అవసరమైన పుస్తకాలతో పాటు కోచింగ్ ఉద్యోగ సాధనకై ఇంటర్వ్యూ స్కిల్స్, స్వయం ఉపాధికి, వివిధ నైపుణ్యాల సాధనకు అవసరమైన అన్ని రకాల తోడ్పాటు ను అందిస్తామని విద్యార్థులకు హామీని ఇచ్చారు. నవీన్ విద్యార్థులతో ముచ్చటించడం ద్వారా వారి వారి అవసరాలను తెలుసుకున్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జి. పద్మావతి మాట్లాడుతూ స్త్రీల వ్యవస్థాపక నైపుణ్యాల పెంపుకై శ్రమిస్తున్న నవీన్ ఐబీఎం సంస్థ, ఉద్యోగ విరమణ చేసినప్పటికీ శ్రీమతి దర్శన్ గ నిరంతరం విద్యార్థుల అభివృద్ధిని కాంక్షించడం కళాశాల విద్యార్థులకు వరం అన్నారు. మరొక పూర్వ విద్యార్థిని గన్న రజిని, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ డెప్యూటీ మేనేజర్ విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అలుమ్ని కోఆర్డినేటర్ పోట్ల కృష్ణవేణి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్. జి. విద్యా ప్రవీణ, ఈడీసీ కోఆర్డినేటర్ శ్రీమతి కె. ఇందిర ఇంకా ఇతర అధ్యాపకులు, కళాశాల ప్రస్తుత మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

Arrangements for the INCUBATION CENTRE

supervised by Sri Naveen Prathapaneni









# NEWS PAPER NOTICE

## మహిళా డిగ్రీ కళాశాలలో కార్యశాల

ఖమ్మంఖానాపురంహవేలి మార్చి16: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం, శనివారం ఎంటర్ ప్రెన్యూర్ షిప్ మెంటర్ డెవలప్మెంట్ కార్యశాలను నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. భారతీయ యువశక్తి ట్రస్ట్, డిగ్రీ కళాశాలలో పనిచేసే అధ్యాపకులు శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు.

# INVITATION

**Government Degree College for Women, Khammam**

(Accredited Grade 'A' by NAAC)
In collaboration with
IBM
Organising

**A TWO DAY STATE LEVEL WORKSHOP ON ENTREPRENEURSHIP MENTOR DEVELOPMENT PROGRAMME**

**ON**

**17th & 18th MARCH, 2023.**

**Chief Patron:** Sri. Naveen Mittal, IAS
Commissioner of Collegiate Education,
Hyderabad, Telangana

**Presided by:** Dr.G.Padmavathi
Principal, Government Degree College for Women,
Khammam

**Key Note Speaker:** Smt. Radhika Meenakshi Shanker
Founder of Wise Owl Counsulting

**Guest of Homours:**
1. Shri. Ajay Kumar
   GM, District Industry Centre, Khammam.
2. Shri. Naveen Prathapaneni
   Sr. Solution Architect,IBM
3. Smt. Chandra Kala Vootkur
   Ex. IBMer

**Workshop Coordinators:**
1. Smt.P.Indira
   EDC-Convenor
   GDCW,Khammam
2. Dr.N.VidyaPraveena
   Coordinator of Women Empowerment Cell
   GDCW,Khammam



Sri. Naveen Mittal, IAS
Commissioner of Collegiate Education
Hyderabad, Telangana



Dr.G.Padmavathi
Principal,
GDCW, Khammam

# INAUGURATION OF 2-DAY WORKSHOP

**LINK:** [https://drive.google.com/file/d/1yBcVA1uXQdFNdpbWt1AOPjb1MyclnfQt/view?usp=sharing](https://drive.google.com/file/d/1yBcVA1uXQdFNdpbWt1AOPjb1MyclnfQt/view?usp=sharing)

# FIRST DAY – 17.03.2023



# SECOND DAY – 18.03.2023






# NEWS CLIPS – 17.03.23

## నైపుణ్యాలను పెంపొందించేందుకే శిక్షణ



వర్క్‌షాపులో మాట్లాడుతున్న ట్రైనర్

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 17: విద్యార్థుల్లో వ్యవస్థాపక నైపుణ్యాలను పెంపొందించడానికి అధ్యాపకుల శిక్షణలో భాగంగా వర్క్‌షాపును నిర్వహిస్తున్నట్లు కన్సల్టింగ్ వ్యవస్థాపకురాలు రాధిక మీనాక్షి తెలిపారు. నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించే వర్క్‌షాపును శుక్రవారం ఆమె ప్రారంభించారు. విద్యార్థులు సమాజం ఎదుర్కొనే సమస్యలను అవకాశాలుగా మలుచుకొని వాటిని వ్యాపారాలుగా అభివృద్ధి పరుస్తూ ఉత్తమ వ్యవస్థాపకులుగా ఎదిగేట్లుగా చూడాలన్నారు. అందుకు తగిన శిక్షణ ఇవ్వాలని అధ్యాపకులను కోరారు. ఈ వర్క్‌షాపులో జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ అజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ పద్మావతి, స్కిల్ నెట్ సంస్థ జాతీయ సలహాదారు కే.చారి తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనికేషన్ స్కిల్స్‌పై దృష్టి సారించాలి

ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ : ప్రభుత్వ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్‌స్కిల్స్ ప్రధానంగా దృష్టి సారించాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి తెలిపారు. రెండు రోజుల కార్యశాల ఈడిసి ఉమెన్ ఎన్‌పవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థుల్లో గల వ్యవస్థాపక నైపుణ్యాలను వెలికితీసి వారు భవిష్యత్తుల్లో వ్యవస్థాపకులుగా మారేందుకు అధ్యాపకులకు అవసరమైన శిక్షణనిచ్చారు. భారతీయ యువశక్తి ట్రస్టు (బివైఎస్‌టి) ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల మధ్య ఎంవోయు పై సంతకం చేశారు. కార్యశాలలో పాల్గొన్న అధ్యాపకులకు సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు డా॥ ఎన్. జనార్ధన్ రెడ్డి, కె. పార్వతి, నవీన్ ప్రతాపనేని, టాస్క్ కో ఆర్డినేటర్ కె. నర్సింహారావు, టిఎస్‌కెసి మెంటర్ సిహెచ్ కవిత, పోట్ల కృష్ణవేణి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



INDIAN EXPRESS

ENTREPRENEURSHIP

## Khammam college hones skills with CSR funds from IBM

B SATYANARAYANA REDDY
@ Khammam

THE Khammam Government Women's Degree College has become a hub for creating entrepreneurs and employees in both government and private sectors, thanks to the corporate responsibility funds (CSR) of IBM company.

This mega project was initiated by Naveen Prathapaneni, an architect working in IBM, who noticed that many rural girls were finding it difficult to get jobs and grow as entrepreneurs despite their talent. In 2016, he started a remote mentoring programme that initially attracted 80 students, and now it has spread to all students.

Due to the pandemic, the programme was halted but recommenced in 2022. The college started the Women Entrepreneurs Development Cell and an incubation centre to empower rural students with remote support to overcome barriers and achieve their career goals, explore entrepreneurship opportunities, and develop entrepreneurship skills.

Mentors regularly interact with students and help them leverage the training and infrastructure at the incubation centre. To ensure that students shrug off their inhibitions, explorative and experimental opportunities are provided to learn everything -- from production to market linkage and financial aspects.

Besides the incubation centre, the college has also established study circles to help students get banking and other jobs. The organisers also bring many pharma and IT companies to the college and arrange job fairs. More than 60 students have found jobs through these opportunities.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రెండు రోజుల కార్యశాల ప్రారంభం

ఖమ్మంటౌన్ మార్చ్ 17(జనం సాక్షి)

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో "విద్యార్థులలో వ్యవస్థాపక నైపుణ్యాలను పెంపొందించడానికి అధ్యాపకుల శిక్షణ" కార్యశాల నేడు ఆరంభమైంది. కార్యశాలకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జి. పద్మావతి స్వాగతోపన్యాసం చేస్తూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులలో వ్యవస్థాపక నైపుణ్యాన్ని పెంపొందించేందుకు భారతీయ యువశక్తి ట్రస్ట్ మరియు జిల్లా పారిశ్రామిక పారిశ్రామిక అభివృద్ధి సంస్థల వంటి సంస్థల ద్వారా కృషి చేస్తున్నాయి అన్నారు "విద్యార్థులలో వ్యవస్థాపక నైపుణ్యాన్ని పెంపొందించడాన్ని" కళాశాల విద్యా కమిషనర్ శ్రీ నవీన్ మిత్తల్ గారి "డ్రీం ప్రాజెక్టు" గా అభివర్ణించారు. కీ నోట్ స్పీకర్, వైస్ అవుల్ కన్సల్టింగ్ సంస్థ వ్యవస్థాపకులు, శ్రీమతి రాధిక మీనాక్షి మాట్లాడుతూ విద్యార్థులు సమాజం ఎదుర్కొనే సమస్యలను అవకాశాలుగా మార్చుకొని వాటిని వ్యాపారాలుగా అభివృద్ధి పరుస్తూ ఉత్తమ వ్యవస్థాపకులుగా ఎదిగేట్లుగా చూడాలని, అందుకు తగిన శిక్షణ ఇవ్వాలని అధ్యాపకులను కోరారు. ఖమ్మం జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీ అజయ్ కుమార్ మాట్లాడుతూ వ్యాపార సంస్థలు ఎదుర్కొనే సమస్యల గురించి వివరించి, టీఎస్ ఐ పాస్ ద్వారా వ్యాపార సంస్థలను స్థాపించడం తేలికైందని, 30 రోజుల లోపలే వ్యాపార సంస్థలను అప్రూవ్ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాక వివిధ ఫండింగ్ ఏజెన్సీ ల గురించి, ప్రభుత్వ పథకాల గురించి వివరించారు.స్కిల్ నెట్ సంస్థ జాతీయ సలహాదారు శ్రీ హెచ్. కె. చారి గారు మాట్లాడుతూ స్మాల్ మరియు మీడియం ఎంటర్ప్రైజెస్ ఎదుర్కొంటున్న సమస్యలను, పారిశ్రమిక విధానాలు వ్యవస్థాపకత మీద ఏ విధమైన ప్రభావితం చూపుతున్నాయో వివరిస్తూ వాటికి పరిష్కార మార్గాలను సూచించారు.



# 18.03.23

## ముగిసిన వ్యవస్థాపక నైపుణ్యాల శిక్షణ

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు ఈడీసీ, ఉమన్ ఎంపవర్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినులకు నిర్వహించిన నైపుణ్యాల కార్యశాల శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.పద్మావతి మాట్లాడుతూ... నైపుణ్యాల శిక్షణను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భారతీయ యువశక్తి ట్రస్టు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మధ్య ఎంవోయూపై సంతకం చేశారు. కార్యశాలలో పాల్గొన్న అధ్యాపకులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు పోట్ల కృష్ణవేణి, డాక్టర్ జనార్దన్‌రెడ్డి, కె.పార్వతి, నవీన్ ప్రతాప్, టాస్క్ కోఆర్డినేటర్ నర్సింహారావు, సీహెచ్ కవిత పాల్గొన్నారు.



శిక్షణ పొందిన విద్యార్థులతో ప్రిన్సిపల్ పద్మావతి, అధ్యాపకులు

వార్త

Open

## మహిళా డిగ్రీ కళాశాలలో ముగిసిన నైపుణ్య శిక్షణా తరగతులు

ఖమ్మం ప్రభాతవార్త :

ఖమ్మం మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతీయ యువశక్తి ట్రస్ట్(బివైఎస్‌టి) మరియు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు వ్యవస్థాపక నైపుణ్యాలను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఆరు రోజుల నుండి మహీంద్రా ప్రైడ్ క్లాస్ ట్రైనింగ్ ప్రోగ్రాం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ.. డిగ్రీ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు కార్పొరేట్ సెక్టార్‌లో ఉద్యోగం పొందడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ ట్రైనింగ్‌లో కమ్యూనికేషన్ స్కిల్స్, గ్రూప్ డిస్కషన్స్, రెసుమె ప్రిపరేషన్, మాక్ ఇంటర్వ్యూస్, గురించి వివరించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల జిల్లాలో ఉన్న అన్ని డిగ్రీ కళాశాలలకు ఆంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ఇంక్యూబేషన్ హబ్‌గా వ్యవహరించున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న అధ్యాపకులకు సర్టిఫికేట్‌లను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌కెసి మెంటర్ సిహెచ్ కవిత, డాక్టర్ ఎస్. జనార్ధన్‌రెడ్డి, ఫెసిలిటేటర్, ఎమ్‌వొఎల్ కె. పార్వతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## 2 రోజుల కార్యశాల ముగింపు ఉత్సవం



ఖమ్మం టౌన్ ,మార్చ్18(జనంసాక్షి) ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులలో గల వ్యవస్థాపక నైపుణ్యాలను వెలికి తీసి, వాళ్ళ భవిష్యత్‌లో వ్యవస్థాపకులుగా మారేందుకు అధ్యాపకులకు అవసరమయిన శిక్షణ కార్యశాల నేడు ముగిసింది.కార్యశాల ఇడిసి మరియు వుమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యం లో జరిగింది. ఈ సందర్భంగా భారతీయ యువ శక్తి ట్రస్ట్ (బివైఎస్ టి )మరియు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల మధ్య ఒక ఎంఓయూ(మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్)పై సంతకం చెయ్యడం జరిగింది. కార్యశాలలో పాల్గొన్న అధ్యాపకులకు సర్టిఫికెట్ ప్రధానం జరిగింది. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జిల్లాలోని అన్ని డిగ్రీ కళాశాలకు "అంట్రప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ ఇంక్యూబేషన్ హబ్" గా వ్యవహరించ నున్నదని, ఈ అవకాశాన్ని అధ్యాపకులందరు వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ డా. జి. పద్మావతి కోరారు. ముగింపు సభలో డా ఎస్ జనార్దన్ రెడ్డి, ఫెసిలిటేటర్,ఎమ్ ఓ ఎల్, శ్రీమతి కె. పార్వతి ఎక్సిక్యూటివ్ ఆఫీసర్, బి వై ఎస్ టి, శ్రీ నవీన్ ప్రతాపనేని, సీనియర్ సొల్యూషన్ ఆర్కిటెక్ట్, ఐ బి యం మరియు వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం నందు గత ఆరు రోజులుగా జరుగుతున్నటువంటి మహీంద్రా ప్రైడ్ క్లాస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఈరోజుతో ముగియనున్నది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి .పద్మావతి గారు మాట్లాడుతూ కార్పొరేట్ సెక్టార్లో ఉద్యోగం పొందడానికి కావలసిన శిక్షణను డిగ్రీ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థినిలు చక్కగా ఉపయోగించు కున్నారు. ఈ ట్రైనింగ్ లో కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, గ్రూప్ డిస్కషన్స్, రెసుమె ప్రిపరేషన్, మాక్ ఇంటర్వ్యూస్ చాలా చక్కగా వివరించారని టాస్క్ కోఆర్డినేటర్ కె. నరసింహారావు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో టి. ఎస్. కే. సి మెంటర్ సిహెచ్ .కవిత,అధ్యాపక బృందం మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## మహిళా కళాశాలలో ముగిసిన వర్క్‌షాప్

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 18: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా అధ్యాపకులకు నిర్వహిస్తున్న వర్క్‌షాపు శనివారంతో ముగిసింది. విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీసి భవిష్యత్తులో వ్యవస్థాపకులుగా మార్చేందుకు అనుగుణంగా భారతీయ యువశక్తి ట్రస్ట్ సభ్యులు డిగ్రీ కళాశాలతో ఎంవోయూ చేసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి పాల్గొన్నారు.

# 25.03.2023

## Inauguration of INCUBATION CENTER by Dr. G. Padmavathi

### Chief Guest: Sri. Naveen Prathapaneni, Sr. Architect, IBM



## 27.04.2023

A Motivational session on Entrepreneur skills by Smt. Satya Rao under the aegis of Sri. Naveen Prathapaneni, Sr. Architect, IBM








**************